

# ఓటరు

# ప్రజాస్వామ్యం పునాది!

# కర్త - క్రియ - కర్మ!!!



## కవితలు

సాంబ శివ రావు సి హెచ్.

# ఓటర్లందరికీ
# అంకితమిస్తూ

# రాజకీయం అంటే !!

రా- రాజ్య సంక్షేమం కోసం పరితపించేది

జ- జనం కొరకు త్యాగానికైనా సిద్ధపడేది

కీ- కీలక నిర్ణయాలను అమలుపరిచేది

యం - యంత్రాంగాన్ని నడిపించేది.

మీ

సాంబ శివ రావు సిహెచ్.

ఓటరే ప్రజాస్వామ్యం ఆశ, శ్వాస, బలం, గళం, పునాది!

ప్రజల చేత నియమించబడేది ప్రజాస్వామ్య ప్రభుత్వం

ప్రజల కొరకు ఏర్పడేది ప్రజాస్వామ్య ప్రభుత్వం

ప్రజల యొక్క భాధ్యత భుజానికెత్తుకునేది ప్రజాస్వామ్య ప్రభుత్వం.

ప్రజలే ఓటర్లుగా పాల్గొని పునాదులుగా నిలబడి నిర్మించేది ప్రజాస్వామ్యం!

నాయకులను ఎన్నుకునేది ఓటరే!

ప్రజా ప్రతినిధులను నియమించేది ఓటరే!

ఆ నాయకుడైనా ఓటరే!

ఆ ఓటుతోనే వాళ్ళ నాయకుడిని –
నిర్ణయించి ప్రభుత్వం ఏర్పరచేది!!

కనుకనే ఓటరు ప్రజాస్వామ్యపు కర్త !

ప్రత్యక్షం గా, పరోక్షంగా పాలించేది ఓటరే !

పనిచేయించేది, పనిచేసేది ఓటరే !

అందుకే ఓటరు ప్రజాస్వామ్య క్రియ.

ఫలితం అనుభవించేది ఓటరే !

అసమర్ధ పాలనకు బలయ్యేది ఓటరే !

అభివృద్ధిని ఆస్వాదించేది ఓటరే !

కాబట్టి ఓటరే ప్రజాస్వామ్యపు కర్మ!!!

మీ

సాంబ శివ రావు సిహెచ్.

# ఓటరూ విశ్వసించు !!

అబద్ధాల ఆర్భాటాన్ని కాదు అభివృద్ధి ప్రదాతను!

అవినీతి అక్రమార్కుల్ని కాదు ఆదర్శ ఆచరణీయుల్ని!

లంచగొండుల్ని కాదు సులక్షణ సంపన్నుల్ని!

రౌడీరాజ్యాన్ని కాదు సంక్షేమ రాజ్యాన్ని!

ప్రజలను అణచేవాళ్ళను కాదు దౌర్జన్యాన్ని అణచేవాళ్ళను!

దుర్మార్గానికి బాటలు పరిచేవాళ్ళను కాదు సన్మార్గపు బాటసారుల్ని!

దోచుకోవడాన్ని పోషించేవాళ్ళను కాదు ప్రశ్నించేవాళ్లల్ని!

మంది మార్బలాన్ని కాదు మంచితనం, మానవత్వాల్ని!

కుల, మత ఛాంధసుల్ని కాదు సమభావపు సామాన్యుల్ని!

వర్గ విద్వేషాలు రెచ్చగొట్టే వాళ్ళని కాదు వినయ విధేయుల్ని!

డబ్బు పంచేవాళ్ళను కాదు అభివృద్ధికి  వినియోగించేవాళ్ళను!

మందు పంచేవాళ్ళను కాదు అభివృద్ధి ఫలాలను పంచేవాళ్ళను!

మనల్ని మనమే విశ్వసిద్దాం మంచినే ప్రోత్సహిద్దాం!

ప్రజాస్వామ్యాన్ని విశ్వసిద్దాం! ఓటును ఆయుధంగా మలచి వేటువేద్దాం!

మీ

సాంబ శివ రావు సిహెచ్.

# నిర్ణయించు!

పుట్టు పూర్వోత్తరాల పుటలు పరిశీలించి నిర్ణయించు!

అవినీతి అక్రమాలు, నేరచరిత్రలు లేవని నిర్ధారించి నిర్ణయించు!

ఉగ్రవాదుల హస్తాలు, మాఫియా అండదండలు

ఉండలేదని తీర్మానించి నిర్ణయించు!

హామీలను నిగ్గతీసి అడిగి నిర్ణయించు!

నిజ నిష్టూరాన్ని నమ్మి నిర్ణయించు!

ప్రజల నాయకుడిని ప్రజాస్వామ్య విశ్వాసికి నిర్ణయించు! నీ ఓటును!!!

మీ

సాంబ శివ రావు సిహెచ్.

# నీ వాళ్ళని ఓటు వేయకు!

నీతి, నిజాయితీ లేనివారికి,
నియమనిబంధనలను పట్టించుకోని వారికి,
నిస్సిగ్గుగా, నిస్సంకోచంగా అవినీతికి పాల్పడేవారికి
నీ వాళ్ళని ఓటు వేయకు!!

నీ కుల మని కనికరించకు!
నీ మత మని మురిసిపోకు!
నీ వర్గమని విర్రవీగకు!
నీ ప్రాంతమని పాకులాడకు!
నీ వాళ్ళని ఓటు వేయకు!!

మీ

సాంబ శివ రావు సిహెచ్.

# ఎన్నికలలో ఎన్ని  కలలో!!!

నేనే ఎన్నికవుతానని అభ్యర్థి కల!

మనవాడే గెలుస్తాడని బంధు గణం కల!

మనదే అధికారమని అనుచరుల కల!

మతి పోగొట్టే బహుమతులిస్తే అధికారం

బహుమతిగా ఇస్తారని కొందరి కల!

ఆదుకుంటానంటే అందలమెక్కిస్తారని కల!

సహకరిస్తే సింహాసనం ఎక్కిస్తారని కల!

ఆదమరిస్తే ముంచుతారని పీడ కల!

ఆయనొస్తే అది చేస్తాడు – ఈయనొస్తే ఇది చేస్తాడని ప్రజల కల!

అన్నింటా అభివృద్ధి సామాన్యుని కల!

అంతా సవ్యంగా జరిగితే చాలని అధికారుల కల!

ఎన్నికలలో  ఎంత మంది ఎన్ని రకాల ఎన్ని కలలో!!!

మీ

సాంబ శివ రావు సిహెచ్.

# ఓటు వేసి ఓడిపోకు మిత్రమా!

మతాన్ని చూసి మత ఛాంధసునికి ఓటు వేసి
మతాన్ని భ్రష్టుపట్టించకు, నువ్వు ఓడిపోకు!

కులాన్ని చూసి కుల ఘాతకునికి ఓటు వేసి
కులాన్ని మంటకలపకు, నువ్వు ఓడిపోకు!

ధన బలాన్ని చూసి ధన దాహానికి ఓటు వేసి
ధనాగారాన్ని దోచుకోనివ్వకు, నువ్వు ఓడిపోకు!

ఆర్భాటాన్ని చూసి అబద్దాల మంత్రానికి ఓటు వేసి
అవినీతిని అందలం ఎక్కనివ్వకు, నువ్వు ఓడిపోకు!

మీ

సాంబ శివ రావు సిహెచ్.

## ఓటరు మహాశయా!!

మార్చుకో నీ ఆలోచనను – మలచగలవు దేశ భవితను.

ఓటు నీ వ్యక్తిగతమే ...కాని... తెలుపును నీ వ్యక్తిత్వం.

కుల, మత, జాతి, వర్గ, ప్రాంత, లింగ, విద్య, ఆస్తి అర్హతలడగని అవకాశం !

అభ్యర్థిలో చూడాల్సింది అభ్యర్థి గణాన్ని కాదు గుణాన్ని, కులాన్ని కాదు కార్యసిద్ధిని, మతాన్ని కాదు మంచితనాన్ని,

జాతిని కాదు జవాబుదారీతనాన్ని, వర్గాన్ని కాదు వ్యక్తిత్వాన్ని, ప్రాంతాన్ని కాదు  పాలనాదక్షతను,

లింగాన్ని కాదు లౌకికతత్వాన్ని, ఆస్తిని కాదు అభ్యుదయాన్ని, అవకాశవాదాన్ని కాదు ఆదర్శవాదిని,

అబద్ధాల మంత్రాన్ని కాదు ఆచరణాత్మకతను!

గుర్తుపెట్టుకోవాలి – అధికారం ఇచ్చేది మనం అణిగిమణిగాల్సిన వాళ్ళం కాదు,

ప్రశ్నలు వేయగలిగేవాళ్ళం మనం పనికోసం ప్రదక్షిణలు చేసే వాళ్ళం కాదు.

దోచుకోవడం నాయకుల హక్కూ కాదు పంచుకోవటం పాలకుల పనీ కాదు.

నిర్ణయం తీసుకో అమూల్య అధికారాన్నిచ్చే నీ ఓటు ఎవరికో

అరాచక రాజకీయునికా, రాజకీయ నాయకునికా!

నిజాన్ని నట్టేట ముంచి, న్యాయాన్ని నాటకీయంగా మలచి, ధర్మాన్ని దగా చేసి, రాజకీయంతో రాజ్యాన్ని ఏలే రాబందులకా!

పదుల వందలు చేతిలో పెట్టి వేల వందలు దోచే ధన దాహానికా, సారా తాగించి మనస్సామ్రాజ్యాన్ని వశం చేసుకొనే సైతానుకా,

తన అవసరానికి తనతో తిప్పు కొని మన అవసరం కోసం చుట్టూ తిప్పుకొనే నమ్మక ద్రోహికా,సొమ్మున్న వాడికా లేక సామ్యవాదికా!

లౌక్యం లేని లొక్కునే వాడికా లేక లౌకికవాదికా! ప్రజలది స్వాహా చేసేవాడికా లేక ప్రజాస్వామ్యవాదికా!

ఎంచుకో ప్రజల కోసం పనిచేసే నాయకుడిని, ప్రజల కొరకు అధికారంలో ఉండే ప్రజాప్రతినిధిని, ప్రజల చేత పాలించే ప్రభుత్వాన్ని,

సంధించు అస్త్ర శస్త్ర సమ్మిళిత ఆయుధంగా నీ ఓటును! నొక్కు మీటను నడిపించే బాటను, నోటాను వాడు బ్రహ్మాస్త్రంగా !

ప్రజాస్వామ్య పునరుద్ధరణకు పూనుకొందాం, పాటించి ఫలితాన్ని సాధిద్దాం!

భారతీయునిగా గర్విద్దాం ! బాధ్యత పంచుకొని బంధాలను పెంచుకొని నవయుగాన్ని నిర్మిద్దాం !

భారతీయునిగా జీవిద్దాం!!! జై హింద్...!!!

మీ

శివ

(సాంబ శివ రావు,8500003206)

ఓటర్ల దినోత్సవం సందర్భంగా 25/01/2014

# ఆకాంక్ష

ఓటర్లు సరైన నిర్ణయంతో సమర్థ నాయకులను ఎన్నుకుంటారని!

స్థిర ప్రభుత్వం ఏర్పడుతుందని, సంక్షేమం సిద్ధిస్తుందని!

ప్రజాస్వామ్యం ప్రభాసిస్తుందని!

దేశ ఐక్యత, సమగ్రత బలపడి, సుస్థిర ప్రగతిని సాధిస్తుందని!

ఆర్థిక స్వేచ్ఛ, అవకాశాలు అందరికీ మెరుగుపడాలని!

విద్య, ఆరోగ్యం, అందరికీ అందుబాటులో ఉండాలని!

దేశమంతా శాంతి ఫరిఢవిస్తూ సర్వతోముఖాభివృద్ధి జరగాలని!


ప్రజలే గెలవాలని, నిజ ప్రజాస్వామ్యం నిలవాలని ఆకాంక్షిస్తూ

మీ
సాంబ శివ రావు సిహెచ్.

*For the Books of the same author you can also visit*

[http://kinige.com/author/Samba+Siva+Rao+Ch](http://kinige.com/author/Samba+Siva+Rao+Ch)



## Trainings Offered to:-

Children ; students; faculty; trainers; leaders; Employees; Marketing executives /distributors/ Franchisers/ Agents/ business partners……;MLMs; Programs for Public sector Enterprises/ Corporate Offices / Industries/ Companies/ Organisations/ NGOs,:

**Programs for Individuals:**

SWOT analysis, Avoiding & controlling negative emotions & Building Positive Thinking, Problem identification & Solution finding, Goal Setting , Initiating Consistent work & Help in achieving goal.

**Programs for Memory Techniques & Exam Preparation (Students):**

Memory Techniques, Explaining what is Education & Exam, How to Read, Remember & Reproduce. Communication skills, listening, writing & speaking skills.

**Programs for Trainers/ Faculty:**

Motivation, Explaining Vision & Mission of the Org, Ownership & commitment, Handling pressure, Effective communication, Teaching application methods, Using Computers, Creating & using Power Point Presentations, Explanation through videos. Explaining How to Inspire the student to listen, How to create friendly atmosphere in the class room, How to train the student to get a comprehensive understanding, How to give lecture without boring, How mingle with the students, How to identify the needs of the student, How to encourage them, How to get good out of them and yield good results... ..

**Programs for MLMs:**

Motivation, Leadership, Effective communication, Personality development, Attitudes, Company background, Vision and Mission, Product , Compensation Plan, Testimonials, Interviewing testimonies, Business Basics, Marketing Techniques, Finding customers, retailing tips, retention of customers, Finding new agents/distributors…,Moving to next Level….

**Programs for Public sector Enterprises/ Corporate Offices / Industries/ Companies/ Organisations/ NGOs,:**

Explaining Vision & Mission of the Org, Initiating to work, working in Limited resources , Ownership, commitment, Handling pressure, Thinking beyond boundaries, Extending work, Effective communication, Work culture & Attitude towards team members, peers, superiors, and organization, controlling negative emotions, creating positive workplace, Career planning…

**Interview Guidance**

**Personality development…………………………….**

*We appreciate your valuable contribution. Thanking you for your interest in us.*


Cell : +91 85000 03206
E-mail : CEOleadthelives@yahoo.in
SAMBA SIVA RAO CH.
B.SC., MHRM, Mini MBA
Advisor, Author, Speaker & Trainer.
E-mail: leadthelives@gmail.com
Websites: www.leadthelives.in
www.leadthelives7.webnode.com
LEAD THE LIVES
Enlightens towards Excellence...
Follow us on
Blogs: www.leadthelives.blog.com/ blogspot.com/ wordpress.com